తప్పుల తడకగా బీసీ కులగణన

- బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రామరాజు

సమావేశంలో మాట్లాడుతున్నా చక్రహరి రామారాజు

నల్లగొండ రూరల్, ఫిబ్రవరి5 : ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన సమగ్ర కులగణన సర్వే తప్పుల తడకగా ఉందని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చక్రహరి రామారాజు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని బీసీ భవన్‌లో అన్ని కుల సంఘాల నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో బీసీలను 46 శాతంగా చూపడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కులగణను తిరస్కరిస్తున్నట్లు తెలిపారు. 2014లో గత ప్రభుత్వం ఒక్క రోజులో జరిపిన కుటుంబ సర్వేలో ఇతర ప్రాంతాల వారు కూడా వచ్చి పాల్గొన్నారని, అప్పుడు రాష్ట్రంలో బీసీలు 51 శాతం ఉన్నట్లు తేలిందన్నారు. మరి ఇప్పుడు బీసీల జనాభా పెరగాల్సి ఉండగా తగ్గడం ఏమిటని ప్రశ్నించారు. బీసీల డిమాండ్లను నెరవేర్చిన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని, లేని పక్షంలో ఆ ఎన్నికల్లో ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నేలపట్ల సత్యనారాయణ, కాసోజు విశ్వనాథం, కంది సుర్యనారాయణ, కాశయ్య గౌడ్, గోలి విజయ్‌కుమార్, ఆదినారాయణ పాల్గొన్నారు.

ట్రాన్స్‌కోలో అనర్హులకు ప్రమోషన్లు ఇవ్వొద్దు

డీఈ కార్యాలయం ఎదుట ట్రాన్స్‌కో ఉద్యోగుల ధర్నా

ధర్నా చేస్తున్న విద్యుత్ యూనియన్ నాయకులు

మిర్యాలగూడ, ఫిబ్రవరి 5: విద్యుత్‌శాఖలో అనర్హులకు ప్రమోషన్లు ఇవ్వవద్దని విద్యుత్ యూనియన్ 327 (ఐఎన్‌టీయూసీ)ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని ట్రాన్స్‌కో డివిజన్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం డివిజన్ కార్యదర్శి పి.రాజేశ్వర్‌రావు మాట్లాడుతూ మిర్యాలగూడ విద్యుత్ డివిజన్ పరిధిలో లైన్‌మెన్‌గా పనిచేస్తున్న వ్యక్తిపై పలు ఆరోపణలతో విజిలెన్స్ ఫిర్యాదులు ఉన్నప్పటికీ స్థానిక ఉన్నతాధికారులు అడ్డదారిలో ప్రమోషన్ ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అనర్హులకు ప్రమోషన్లు ఆపే వరకు ధర్నా కొనసాగిస్తామని హెచ్చరించారు. స్పందించిన డీఈ వారితో మాట్లాడారు. సదరు లైన్‌మెన్‌పై వచ్చిన డీఈ ఎంక్వైరీ రిపోర్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటామని, విద్యుత్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమించారు. కార్యక్రమంలో నాయకులు ఆంజనేయులు, సత్తార్, గోపాల్‌రెడ్డి, అబ్దుల్‌పాషా, శ్రీరాములు, రమణారెడ్డి, రవినాయక్, కొండల్, కుమార్, సైదులు, శ్రీధర్‌రెడ్డి, రవీందర్, వెంకటేశ్వర్లు, ముత్యాలు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్ర ప్రస్తావనే లేదు

- సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న తుమ్మల వీరారెడ్డి

నకిరేకల్, ఫిబ్రవరి 5 : రాష్ట్రానికి చెందిన ఇద్దరు కేంద్రంలో మంత్రులుగా ఉన్నప్పటికీ ఇటీవల కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణ ఊసేలేదని సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డిమ ఎద్దేవ చేశారు. నకిరేకల్ మండలకేంద్రంలోని ఎన్ ఆర్ భవనంలో బుధవారం నిర్వహించిన పార్టీ నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బడ్జెట్ కేటాయింపుల్లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర బడ్జెట్‌లో విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం దురదృష్టకరమన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేయాలనే ఆలోచనలో ఉన్నట్లు తేలిందన్నారు. కార్మికుల హక్కులు కాలరాసేలా ఉన్న 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, కనీస వేతనం రూ.26 వేలుగా నిర్ణయించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల, మండల కార్యదర్శులు రాచకొండ వెంకట్‌గౌడ్, లూర్దు మారయ్య, పెంజర్ల సైదులు, అవిశెట్టి శంకరయ్య, చలకాని మల్లయ్య నాయకులు వంటెపాక వెంకటేశ్వర్లు, చెన్నబోయిన నాగమణి, కృష్ణ, కోట లింగయ్య, పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

నార్కట్‌పల్లి : ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 5 : రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేసినందుకు నిరసనగా మాల మహానాడు ఆధ్వర్యంలో బుధవారం స్థానిక బస్టాండ్ ఆవరణలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో సంఘం మండల నాయకులు మాదాసు నరేశ్, కిరణ్, రామలింగం, హేమంత్, నరేందర్, మల్లయ్య, నరసింహ పాల్గొన్నారు.

నల్లగొండ రూరల్ : శాసనసభ, మండలిలో ఎస్సీ వర్గీకరణను ఆమోదిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేయడంపై జాతీయ మాలమహానాడు ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని గడియారం సెంటర్‌లో రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో సంఘం స్టీరింగ్ కమిటీ సభ్యుడు గోలి సైదులు, సంఘం జిల్లా అధ్యక్షుడు బోగరి విజయ్‌కుమార్, నాయకులు సంద యాదగిరి, అద్దంకి రవి, విజయ్, రామకోటి, వల్కి వెంకటేశం పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి

- మహిళా పోలీస్‌స్టేషన్ సీఐ కరుణాకర్

మాట్లాడుతున్న సీఐ కరుణాకర్

నీలగిరి, ఫిబ్రవరి 5 : మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండేలా యువజన సంఘాలు కృషి చేయాలని మహిళా పోలీస్‌స్టేషన్ సీఐ కరుణాకర్ అన్నారు. బుధవారం నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో స్థానిక రెడ్‌క్రాస్ భవన్‌లో యువజన సంఘాల సభ్యులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి గ్రామంలో యువత డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ విజయ్‌కుమార్, నెహ్రూ యువకేంద్రం అధికారి ప్రవీణ్‌సింగ్, వయోవృద్ధుల శాఖ అధికారి కంకణాల నాగిరెడ్డి, పెరిక సంపత్‌కుమార్, కొండానాయక్, ప్రసాద్ పాల్గొన్నారు.

చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్చాలి

- సీడీపీఓ సక్కుబాయి

అక్షరాభ్యాసంలో పాల్గొన్న సీడీపీఓ సక్కుబాయి

మర్రిగూడ, ఫిబ్రవరి5 : మూడేండ్లు నిండిన చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రానికి పంపించాలని సీడీపీఓ సక్కుబాయి తల్లిదండ్రులను కోరారు. బుధవారం మండలంలోని తమ్మడపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన నిర్వహించి మాట్లాడారు. ఆరు నెలలు దాటిన పిల్లలకు తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారం అందించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు యశోద, హెచ్ఎం ఉమాశంకర్ రావు, పంచాయతీ కార్యదర్శి అనూష, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా ప్రయాణం

- ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులు
- ప్రమాదాల బారిన పడుతున్న కూలీలు

పరిమితికి మించి కూలీలను ఎక్కించుకొని పెద్దవూరకు వస్తున్న ఆటో

పెద్దవూర, ఫిబ్రవరి 5: ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకొని వెళ్తుండడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. అయినా ఆటో డ్రైవర్ల తీరు మారడం లేదు. ముఖ్యంగా కూలీలు, విద్యార్థులు సమయానికి వెళ్లాలనే ఆతృతతో ఆటోలు ఎక్కుతుండగా డ్రైవర్లు సైతం ఉన్నవారందరినీ తమ ఆటోలోనే కుక్కి మరీ తీసుకెళ్తున్నారు. ఒక ఆటోలో ఏడుగురికి మాత్రమే అనుమతి ఉండగా సుమారు 30 మంది వరకు ఎక్కించుకొని వెళ్తున్నారు. ఆటో డ్రైవర్లు ఆటో ముందు, వెనుక భాగంలో, చివరకు టాప్‌పైన కూడా ప్రయాణికులను ఎక్కించుకొని ప్రమాదకరంగా ప్రయాణిస్తున్నారు. పరిమితికి మించి ప్రయాణికులతో అతివేగంగా, అజాగ్రత్తగా నడపడం వల్ల నిత్యం ప్రమాదాలు జరిగి కూలీలు, విద్యార్థులు మృత్యువాత పడుతున్నారు. పెద్దవూర మండలంలో పత్తి, మిర్చి ఏరేందుకు, వ్యవసాయ పనులకు నిత్యం హాలియా, త్రిపురారం, నిడమనూరు మండలాల నుంచి సుమారు రెండు నుంచి మూడు వేల మంది కూలీలు వస్తుంటారు. ఉదయం వచ్చి పనులు ముగించుకొని సాయంత్రం తిరిగి వెళ్తారు. దీనిని ఆసరాగా చేసుకొని ఆటో డ్రైవర్లు కూలీలను పరిమితికి మించి ఎక్కించుకొని వెళ్తున్నారు. మహిళలు సైతం ఆటో టాప్‌పైన, వెనుక నిల్చుని ప్రయాణం సాగిస్తుండడంతో ప్రమాదాల బారిన పడుతున్నారు. పోలీసులు పలుమార్లు ఆటో డ్రైవర్లకు కౌన్సెలింగ్ ఇచ్చినా వారి తీరు మారడం లేదు. సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకొని కూలీలను ప్రమాదాల బారిన పడకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

7న ఎమ్మెల్సీ అభ్యర్థిగా నర్సిరెడ్డి నామినేషన్

రామగిరి, ఫిబ్రవరి 5: నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా అల్లుబెల్లి నర్సిరెడ్డి నామినేషన్ వేస్తారని టీఎస్‌యూటీఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు బక్కా శ్రీనివాసాచారి, పెరుమళ్ల వెంకటేశ్వర్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11గంటలకు క్లాక్‌టవర్ నుంచి ర్యాలీగా బయల్దేరి కలెక్టరేట్ చేరుకొని నామినేషన్ సమర్పిస్తారని పేర్కొన్నారు. తమకు మద్దతు తెలుపుతున్న సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు ర్యాలీలో పాల్గొన్నాలని కోరారు.

యూత్ ఫర్ సేవతో ఎన్‌జీ కళాశాల ఒప్పందం

రామగిరి, ఫిబ్రవరి 5: నల్లగొండలోని ఎన్‌జీ కళాశాల, యూత్ ఫర్ సేవ స్వచ్ఛంద సంస్థతో బుధవారం అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు ప్రిన్సిపాల్ సముద్రాల ఉపేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఒప్పందం ప్రకారం యూత్‌ఫర్ సేవ, ఫిజిక్స్ డిపార్టుమెంట్ సంయుక్తంగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారని వెల్లడించారు. పర్యావరణం, విద్య, గ్రామీణ జీవనోపాధిపై అధ్యయనం చేస్తారని తెలిపారు.

ఎంజీయూ అధికారుల పదవీకాలం పొడిగింపు

రామగిరి, ఫిబ్రవరి 5: ఎంజీయూలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న అధికారుల పదవీకాలాన్ని పొడిగిస్తూ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ ఆదేశాలమేరకు బుధవారం రిజిస్ట్రార్ అల్వాల రవి ఉత్తర్వులు జారీచేశారు. సీఓఈగా జి.ఉపేందర్‌రెడ్డి, ఐక్యూఏసీ డైరెక్టర్‌గా మిర్యాల రమేశ్‌కుమార్, ఆడిట్ సెల్ అసిస్టెంట్ డైరెక్టర్, సీడీసీ కోఆర్డినేటర్‌గా ఎం.జయంతి పదవీ కాలం మరో సంవత్సరం పెంచినట్లు తెలిపారు.

ఒకరి నేత్రదానంతో ఇద్దరు అంధులకు కంటిచూపు

నీలగిరి, ఫిబ్రవరి 5 : ఒకరి నేత్రదానంతో ఇద్దరు అంధులకు కంటిచూపును అందించవచ్చని కంటివైద్య నిపుణుడు డాక్టర్ ఏసీ హెచ్ పుల్లారావు అన్నారు. లయన్స్‌క్లబ్ ఆఫ్ నల్లగొండ ఎలైట్, ఐడో నేషన్‌సెంటర్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రానికి చెందిన ఇద్దరి నుంచి నేత్రాలను సేకరించారు. పట్టణంలోని మర్రిగూడ మానసవిహార్‌కు చెందిన కోట్ల కమలమ్మ, బస్టాండ్ సమీపంలో ఉంటున్న కర్నె శంకరయ్య బుధవారం మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యుల సహకారంతో వారి నేత్రాలను సేకరించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ఆఫ్ నల్లగొండ ఎలైట్ అధ్యక్షుడు గోవిందరెడ్డి, క్లబ్ సభ్యులు ఏచూరి శైలజ, చిరునోముల చంద్రశేఖర్, మేనేజింగ్ డైరెక్టర్ హరినాథ్, డాక్టర్.హరికృష్ణ, సాయిరక్ష ఆస్పత్రి ఎండీ ప్రభాకర్‌గౌడ్, లయన్స్ క్లబ్ కార్యదర్శి నిమ్మల పిచ్చయ్య, కోశాధికారి శంకరయ్య, ఐఎంఏ అధ్యక్షుడు దామెర యాదయ్య, కార్యదర్శి డాక్టర్.రమేశ్ పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో రైతు మృతి

నల్లగొండ సిటీ, ఫిబ్రవరి 5: కనగల్ మండలం జీ.ఎడవల్లి గ్రామానికి చెందిన రైతు మన్నెం గోపి బుధవారం విద్యుదాఘాతంతో మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మన్నెం గోపి గ్రామ శివారులో తన పొలానికి నీరు పెట్టేందుకు ఉదయం 11 గంటల సమయంలో వెళ్లాడు. పొలం వద్ద మోటర్ అన్ చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై కింద పడిపోయాడు. చుట్టు పక్కల ఉన్న రైతులు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వారు గోపిని చికిత్స నిమిత్తం నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన డాక్టర్లు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి తండ్రి యాదయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విష్ణుమూర్తి తెలిపారు.

చికిత్స పొందుతూ వృద్ధుడి మృతి

మాడ్గులపల్లి, ఫిబ్రవరి 5: అనారోగ్యంతో బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యకు పాల్పడిన మండలంలోని కన్నెకల్ గ్రామానికి చెందిన జొన్నలగడ్డ వెంకట్‌రాంరెడ్డి(85) చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. ఎస్ఐ కృష్ణయ్య తెలిపిన వివరాల ప్రకారం.. వెంకట్‌రాంరెడ్డి భార్య రాములమ్మ రెండు సంవత్సరాల క్రితం మృతిచెందగా గ్రామంలో ఒంటరిగా ఉంటున్నాడు. ఒంటరితనం, అనారోగ్యంతో జీవితంపై విరక్తి చెంది ఈ నెల 4న ఇంట్లో గడ్డి మందు తాగాడు. గమనించిన వెంకట్‌రాంరెడ్డి అన్న కొడుకు బంగారురెడ్డి చికిత్స నిమిత్తం నల్లగొండలోని ప్రభుత్వ దవాఖానకు తరలించాడు. చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు.

రోడ్డు ప్రమాద బాధితుడికి ఎమ్మెల్సీ కోటిరెడ్డి పరామర్శ

ఆస్పత్రిలో సత్యంరెడ్డిని పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి

మిర్యాలగూడ, ఫిబ్రవరి 5: తిరుమలగిరి(సాగర్) మండలం బోయగూడెం గ్రామానికి చెందిన సత్యంరెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి మిర్యాలగూడలోని ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ ఎంసీ.కోటిరెడ్డి బుధవారం ఆస్పత్రికి వెళ్లి సత్యంరెడ్డిని పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

అద్దె ప్రాతిపదికన ఆర్టీసీ బస్సులు : ఆర్ఎం జానిరెడ్డి

నల్లగొండ సిటీ, ఫిబ్రవరి 5: వివాహాది శుభకార్యాలకు ఆర్టీసీ బస్సులను అద్దె ప్రాతిపదికన ఇవ్వనున్నట్లు ఆర్టీసీ రీజనల్ మేనేజర్ జానిరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రీజియన్ పరిధిలోని డిపోల నుంచి పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, డీలక్స్, సూపర్ లగ్జరీ బస్సులను అద్దెకు తీసుకోవచ్చని పేర్కొన్నారు. కిలో మీటర్‌పై గతంలో కంటే రూ.7 తగ్గింపు ఉంటుందని, 6 గంటల వెయిటింగ్ చార్జి వినహాయింపు ఉంటుందని తెలిపారు. ప్రైవేట్ వాహనాల కన్నా తక్కువ చార్జీలోనే ఆర్టీసీ బస్సులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. డ్రైవర్ బత్తా ఇవ్వాల్సిన పని లేదని, సౌకర్యవంతమైన బీఎస్-6 టెక్నాలజీ ఉన్న కొత్త బస్సులు చెప్పిన చోట నుంచి ఎక్కడికైనా ఎన్ని గంటలైనా అద్దెకు తీసుకోవచ్చని తెలిపారు. బస్సుల బుకింగ్ కోసం నల్లగొండ-9959844918, మిర్యాలగూడ- 7382833790, దేవరకొండ- 7382833031, నార్కట్‌పల్లి- 9848584198, సూర్యాపేట -7989225791, కోదాడ- 7780433533, యాదగిరిగుట్ట -9885103165 నంబర్లకు సంప్రదించాలని సూచించారు.

చరిత్రకారులకు సన్మానం

చరిత్రకారులను సన్మానిస్తున్న స్వచ్ఛంద సంస్థ సభ్యులు

పెద్దఅడిశర్లపల్లి, ఫిబ్రవరి 5 : మండలంలోని గుడిపల్లిలోని గ్రంథాలయంలో బుధవారం మన ఊరు మన గుడిపల్లి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో చరిత్రకారులను ఘనంగా సన్మానించారు. ప్రముఖ పురావస్తు పరిశోధకుడు డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి, కొత్త తెలంగాణ చరిత్ర బృందం సభ్యులు దేవరకొండకు చెందిన యూనుస్ ఫర్హాన్‌ను సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు బోయ శ్రీనివాస్‌రెడ్డి, పడాల సైదులు, సముద్రాల శేఖర్, గోలి ఈశ్వర్, గోలి శంకర్ పాల్గొన్నారు.

ముంపు గ్రామానికి విద్యుత్ సరఫరా పునరుద్ధరణ

మర్రిగూడ, ఫిబ్రవరి 5 : శివన్నగూడెం ప్రాజెక్టు ముంపు గ్రామమైన నర్సిరెడ్డిగూడేనికి విద్యుత్ సరఫరాను ట్రాన్స్‌కో అధికారులు బుధవారం పునరుద్ధరించారు. మంగళవారం రాత్రి విద్యుత్ సరఫరా నిలిపి వేయడంపై 'ముంపు గ్రామంపై దౌర్జన్యం' శీర్షికన నమస్తే తెలంగాణలో కథనం ప్రచురితమైంది. దాంతో స్పందించిన ట్రాన్స్‌కో అధికారులు విరిగిపోయిన విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేసి సరఫరాను పునరుద్ధరించారు. ఈ సందర్భంగా ట్రాన్స్‌కో ఏఈ వంశీకృష్ణ మాట్లాడుతూ టిప్పర్ తగలడంతో కరెంట్ స్తంభాలు విరిగాయని, వాటి స్థానంలో కొత్త స్తంభాలు ఏర్పాటు చేసి గ్రామానికి కరెంట్ సరఫరాను పునరుద్ధరించినట్లు తెలిపారు.

సరస్వతి విగ్రహం ఏర్పాటుకు భూమిపూజ

భూమిపూజలో పాల్గొన్న ఉపాధ్యాయులు, గ్రామస్తులు

చండూరు, ఫిబ్రవరి 5: మండలంలోని పుల్లెంల జడ్పీహెచ్ఎస్‌లో అదే గ్రామానికి చెందిన లోక వెంకటేశ్వర్లు ఏర్పాటు చేస్తున్న సరస్వతి విగ్రహానికి బుధవారం స్కూల్ హెచ్ఎం ఆర్ సరస్వతి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలలో మౌలిక సదుపాయల కల్పనకు దాతలు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో గ్రామస్తులు బొడ్డు సతీశ్‌గౌడ్, పిన్నింటి నరేందర్‌రెడ్డి, చెరుకు శివగౌడ్, కొడతం కిరణ్‌కుమార్‌రెడ్డి, ఇరిగి శివకుమార్, ముక్కాముల రాజు, పోలె సురేశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ ఓటరు జాబితా ఆమోదం

మిర్యాలగూడ రూరల్,ఫిబ్రవరి5 : గ్రామ పంచాయతీల్లో వార్డుల వారీగా రూపొందించిన ఓటరు జాబిత సప్లిమెంటరీ -2ను అఖిలపక్ష నాయకుల సమావేశంలో ఆమోదించారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ శేషగిరి శర్మ అధ్యక్షతన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రస్తుతం రూపొందించిన జాబితాపై అభ్యంతరాలు తెలుపాలని కోరారు. నాయకుల నుంచి ఎలాంటి అభ్యంతరాలు రాక పోవడంతో ఓటరు తుది జాబితాను ప్రకటించారు. సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు ఎం.సైదులుయాదవ్, సీపీఎం మండల కార్యదర్శి రవినాయక్, కాంగ్రెస్, బీజేపీ పార్టీ మండలాధ్యక్షులు బసయ్యగౌడ్, రవికుమార్ పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన

హాలియా, ఫిబ్రవరి 5 : ఆయిల్‌పామ్ తోటల సాగుపై బుధవారం అనుముల మండలం కుపాసిపల్లి గ్రామంలో రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పతాంజలి ఫుడ్స్ జిల్లా మెనేజర్ మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ అయిల్‌పామ్ సాగుకు రాష్ట్ర ప్రభుత్వం పోత్సాహం అందిస్తుందన్నారు. బిందు సేద్యం, మొక్కల కోసుగోలుపై సబ్సిడీతో పాటు నిర్వహణ కోసం ఎకరాకు రూ.4200 అందిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏరియా అధికారి సంపత్‌కుమార్, ఫీల్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆత్మీయ భరోసా పథకంలో అనర్హులను తొలగించాలని వినతి

మిర్యాలగూడ, ఫిబ్రవరి 5: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం లబ్ధిదారుల్లో ఉన్న అనర్హులను తొలగించాలని, అర్హులైన పేదలకు పథకాన్ని అందించాలని మండలంలోని బాదలాపురం గ్రామస్తులు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట వారు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం కార్యాలయంలో వినతి పత్రం అందించారు. ఇటీవల గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో ప్రకటించిన జాబితాలో అనర్హులు ఉన్నారని, తిరిగి సర్వే చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మేడి మరియమ్మ, రూప, శైలజ, సరోజన, వెంకమ్మ, శిరీష, లలిత, విజయ, వెంకటమ్మ పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

చందంపేట(దేవరకొండ), ఫిబ్రవరి 5 : చందంపేట మండలంలోని ధర్మతండాలో నెకొన్న విద్యుత్ సమస్యను పరిష్కరించాలని కోరుతూ పలువురు తండావాసులు బుధవారం దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలూ నాయక్‌ను కలిసి విన్నవించారు. స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో నారాయణరెడ్డి, పూల్య, హనుమంతు, బద్రు, రాజు, దశరథ, తిరుపతి, శివ ఉన్నారు.

విద్యార్థులు విద్యారంగంలో రాణించేలా కృషి చేయాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందిస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

రామగిరి, ఫిబ్రవరి 5: విద్యార్థులు విద్యారంగంలో రాణించేలా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. నల్లగొండలోని కేంద్రీయ విద్యాలయంలో బుధవారం నిర్వహించిన విద్యాలయ మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కేవీలో జరుగుతున్న కార్యక్రమాలను ప్రిన్సిపాల్ జి.శ్రీనివాసులు కలెక్టర్‌కు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. 53వ కేవీఎస్ నేషనల్ స్పోర్ట్స్ మీట్‌లో మెడల్స్ సాధించిన విద్యార్థులకు కలెక్టర్ ప్రశంసాపత్రాలను అందించారు. కార్యక్రమంలో వీఎంసీ సభ్యులు శంకరయ్య, అనూరాధ, నర్సిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన వైద్యం అందించాలి : డీఎంహెచ్‌ఓ

పీహెచ్‌సీలో రికార్డులు పరిశీలిస్తున్న డీఎంహెచ్‌ఓ శ్రీనివాస్

చందంపేట, ఫిబ్రవరి 5 : పేదలకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా వైద్యాధికారి పుట్ల శ్రీనివాస్ ఆదేశించారు. బుధవారం చందంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. సిబ్బంది సమయపాలన పాటించాలని, ప్రభుత్వ ఆస్పత్రుల్లో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని సూచించారు. ఆయన వెంట డిప్యూటీ డీఎంహెచ్‌ఓ కేసాని రవి, మండల వైద్యాధికారి చందూలాల్, సూపర్‌వైజర్లు, సిబ్బంది ఉన్నారు.

పర్యావరణాన్ని కాపాడేలా బాయిలర్ల నిర్వహణ ఉండాలి

నేషనల్ ప్రొడక్టివిటీ కౌన్సిల్ డిప్యూటీ డైరెక్టర్ వినోద్‌కుమార్

సమావేశంలో మాట్లాడుతున్న వినోద్‌కుమార్

మిర్యాలగూడ, ఫిబ్రవరి 5: కాలుష్యాన్ని నియంత్రిస్తూ పర్యావరణాన్ని పరిరక్షించేలా రైస్ మిల్లుల బాయిలర్లను నిర్వహించాలని నేషనల్ ప్రొడక్టివిటీ కౌన్సిల్ డిప్యూటీ డైరెక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. బుధవారం స్థానిక రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో రైస్ మిల్లర్లు, బాయిలర్ల నిర్వాహకులకు నిర్వహించిన వర్క్‌షాప్‌లో ఆయన మాట్లాడారు. ఇంధనం కాల్చడం వల్ల వచ్చే వేడిని ఆప్టిమైజ్ చేయాలని, వ్యర్థ ఉష్ణాన్ని పునరుద్ధర